ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 27 ఏప్రిల్ , 2026 | పేజీలు : 04

## సమగ్ర అభివృద్దే లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజాసేవే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.నల్లగొండ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వేడుక ఫంక్షన్ హాల్ ను ఆదివారం మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, నల్లగొండ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇటువంటి ఆధునిక సౌకర్యాలతో కూడిన వేదికలు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మునుగోడు దేవరకొండ నియోజకవర్గాల్లోని కరువు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు త్రాగునీరు అందించేందుకు చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి 3 లక్షల 61 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డితో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 107 విడుదల చేసి 11/06/2015 తేదీన చర్లగూడెం వద్ద గత ప్రభుత్వం ఈ పథకానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 3 లక్షల 41 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టరాంపల్లి, చర్లగూడెం, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయి కానీ ఈ ప్రాజెక్టు విషయమై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఏదుల్లా రిజర్వాయర్ నుండి రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజుల పాటు 30 టీఎంసీలు నీటిని తీసుకునే విధంగా డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అవసరమైనన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లాలో సుమారు 3 లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు వందల గ్రామాలకు త్రాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు పూర్తి చేసేందుకు గత ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం వలన నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. ఇంకా 9.5 కిలోమీటర్లు సొరంగం తవ్వాల్సి ఉందని ఈ బడ్జెట్లో కేటాయించిన 800 కోట్లు సరిపోవని అన్నారు. పూర్తి నిధులు ఇచ్చి త్వరితగతిన పూర్తి చేయుటకు పర్యవేక్షణ కమిటీని వేయాలని కోరారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలోనైనా ఫ్లోరిడ్ పీడత కరువు, కాటకాలతో ఉన్న నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడానికి డిండి ఎత్తిపోతల పథకం, శ్రీశైల సొరంగ మార్గాన్ని తక్షణమే పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాట్లాడుతూ చర్లగూడెం ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి నారాయణపురం మరియు చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించే విధంగా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్, రొండి నరసింహ, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, దాసరి మనోహర్, శనిగల వెంకటేష్, సికిల్ మెట్ల రమేష్, కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.




## బాధ్యతతో గృహాలను సందర్శించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సూపర్వైజర్ల శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని ప్రతి అధికారి బాధ్యతతో గృహాలను సందర్శించి వివరాలను నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి శిక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా ప్రమాణాకు కేరాఫ్ కెవిఆర్




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కృష్ణ మానస కాలనీలో విజయవంతంగా నిర్వహిస్తున్న కేవీఆర్ ఐఐటీ అకాడమి ఉన్నత విద్యా ప్రమాణాలకు కేరాఫ్‌గా నిలుస్తుందని స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ అన్నారు. ఆదివారం ఆయన అకాడమి డైరెక్టర్ కాతోజు వినోద్‌కుమార్‌ను అభినందించి మాట్లాడారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకోని ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ విజయవంతం కావాలని ఆయన అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టితో మాథ్స్, సైన్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని అన్నారు. ప్రజలు కేవీఆర్ విద్యా సంస్థలు అందించే ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# స్వీయగణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా స్వీయగణను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జనగణన 2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయగణనపై ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయగణన ప్రక్రియ నేటి నుండి మే 10 వరకు అందుబాటులో ఉంటుందని ఈ కాలంలో ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, సౌకర్యాలు మొదలైన అంశాలను అధికారిక వెబ్‌పోర్టల్ ద్వారా సులభంగా నమోదు చేయవచ్చన్నారు. ఈసారి జనగణనలో మొదటిసారిగా స్వీయగణనను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది దేశాన్ని డిజిటల్ దిశగా తీసుకెళ్లే ముఖ్యమైన అడుగు అన్నారు. స్వీయ గణన ద్వారా కుటుంబాలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ఈ ప్రక్రియ సురక్షితమైన వెబ్‌పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్, ఓటిపి ఆధారంగా జరుగుతుందని చెప్పారు. గృహస్తులు తమ నివాస స్థలాన్ని (రాష్ట్రం, జిల్లా, గ్రామం/పట్టణం) ఎంపిక చేసి డిజిటల్ మ్యాప్‌లో ఖచ్చితంగా గుర్తించాలన్నారు. అందరికి అర్థమయ్యే విధంగా వారి వారి భాషను ఎంపిక చేసుకోవచ్చని, అవసరమైన సహాయం కోసం టిప్స్ అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలన్ని పూర్తిగా నమోదు చేసిన తరువాత ప్రత్యేకమైన ఎస్.ఇ ఐడి ఎస్.ఎం.ఎస్/ఈమెయిల్ ద్వారా అందుతుందన్నారు. స్వీయ గణన చేసినప్పటికి ఎన్యుమరేటర్ గృహ సందర్శన తప్పసరన్నారు. ఎన్యుమరేటర్ ఎస్.ఇ ఐడిని సేకరించి, వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేసి ఫైనల్‌గా సమర్పిస్తారన్నారు. హెచ్‌ఎల్‌ఓ యాప్ ద్వారా డేటా ధృవీకరణ జరుగుతుందన్నారు. ఒకవేళ ఎస్.ఇ చేయని కుటుంబాల వివరాలను సైతం ఎన్యుమరేటర్ స్వయంగా నమోదు చేస్తారని ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్ చేసే ప్రజలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశంలోనే మీ వివరాలను నమోదు చేయాలన్నారు. లొకేషన్ మ్యాపింగ్‌ను ఖచ్చితంగా చేయాలని, ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబం నమోదు చేయాలన్నారు. ఫైనల్ సబ్మిట్ చేసే ముందు వివరాలను జాగ్రత్తగా ఒకసారి పరిశీలించుకోవాలన్నారు. తప్పు లొకేషన్ లేదా తప్పు సమాచారం ఇచ్చినట్లయితే డేటా సరిపోలకపోవచ్చన్నారు. సమర్పణ అనంతరం లభించే ఎస్ఇ ఐడిని భద్రపరచుకోవాలని సూచించారు. ప్రజల స్వయంగా తమ వివరాలను నమోదు చేయడం ద్వారా ఖచ్చితమైన జనగణన సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబ తప్పకుండా స్వీయ గణనలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఎస్ఓ ఇస్లావత్ ఓబులాలు, ఎస్ఓ వి. రామారావు, ఎం. రాజేష్, దున్న శ్యామ్ పాల్గొన్నారు.





## ఉచిత వైద్య శిబిరాలు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామంలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఒగ్గు కిరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామ పంచాయితీలో సూర్యాపేట మ్యాక్స్ విజన్ ఐ కేర్ వారి సౌజన్యంతో గ్రామ పెద్దలు రౌతు మదన్‌మోహన్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో వైద్యులు రావుల అనిల్ కుమార్, సిబ్బంది కర్నాటి ఉదయ్, పాక నరేష్‌లు అత్యాధునిక కంప్యూటర్ల ద్వారా 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాల పంపిణీ, చికిత్స అవసరమైన వారికి ఆసుపత్రికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి పవన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా సహకారం



**ప్రజాపక్షం/నూతనకల్ :** ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయిన ఇంటికి ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాషపంగు వినయ్ ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోగా విషయం తెలుసుకున్న ఆయన ఆర్థిక సహాయం అందించి పరామర్శించారు. ప్రమాద విషయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ దృష్టికి తీసుకువెళ్ళి పార్టీ తరపున సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మస్కపురం వెంకన్న, వార్డు సభ్యులు చిప్పలపల్లి రాంబాబు, బొల్క చంద్రయ్య, నాయకులు సోమిరెడ్డి మల్లారెడ్డి, గుగ్రం వెంకన్న, కనకం వెంకన్న, కోట ఎల్లయ్య, భాషపంగు లింగయ్య, చిప్పలపల్లి వీరన్న పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత దేవాలయ శంకుస్థాపన

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మండల కేంద్రంలో వాసవి మాత దేవాలయ శంఖుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాసవి వైశ్య సేవా సమితి అధ్యక్షులు పాలవరపు సంతోష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న మాట్లాడుతూ శ్రీవాసవి మాత దేవాలయంతోపాటు శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయాల నిర్మాణం కోసం 102 మంది ఆర్యవైశ్యులతో ట్రస్ట్ సభ్యులుగా ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. దేవాలయ నిర్మాణానికి ఆర్యవైశ్యలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి అంతయ్య, ఈగా లక్ష్మయ్య, తాటికొండ సీతయ్య, తల్లాడ కేదారి, బుద్దా వీరయ్య, బండారు దయాకర్, చెర్విరాల మల్లయ్య, ఈగ శ్రీనివాస్, తాళపల్లి సత్యనారాయణ, సోమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌దారుపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రామాలయ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న మామిడి సైదులుపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోమటికుంట గ్రామానికి చెందిన గట్టు రమేష్, గ్రామస్తులు కోరారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని కోమటికుంట గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో 50 ఏళ్ల క్రితం రామాలయానికి భూమిని కేటాయించినట్లు తెలిపారు. అందులో కొంత భూమి పక్కనే ఉన్న మామిడి సైదులు తీసుకొని ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నట్లు చెప్పారు. రామాలయంకు చెందిన భూమిని కూడా తన ఇంటితోపాటు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని బ్యాంకులో రుణం కూడా తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై పెద్దమనుషుల సమక్షంలో ప్రశ్నించగా తాను బ్యాంకులో తీసుకున్న లోన్‌ను క్లియర్ చేసి స్థలాన్ని రామాలయానికి అప్పగిస్తానని తీర్మానం చేసినట్లు వివరించారు. ఆ తీర్మానం



చేసి 30 నెలలు గడుస్తున్నా నేటి వరకు బ్యాంకు రుణం క్లియర్ చేయడంలేదని ఇదేమని ప్రశ్నిస్తే తమపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. ఈ విషయమై తాము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ఉన్నత అధికారులు స్పందించి రామాలయం భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై తగిన చర్యలు తీసుకొని రామాలయం భూమి రామాలయానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మామిడి జానయ్య, చెరుకుపల్లి అశోక్, మహేష్, చంద్రయ్య, అచ్చయ్య, ఈదమ్మ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన అందుబాటులో ఉంటుందని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల ముగింపు సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆదివారం నేరేడుచర్ల ప్రభుత్వ పాఠశాల, ఎస్‌సి, ఎస్‌టి, బిసి బాలుర వసతి గృహాల వార్డెన్ల సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల నుండి ర్యాలీ, మానవ హారం నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు కరపత్రాలు అందించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, వార్డెన్లు చందులాల్, వెంకటేష్, దేవదాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పశువైద్యుల ఆత్మగౌరవానికి ప్రతీకగా సాహిత్యం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పశువైద్యాధికారిగా సేవలు అందిస్తూనే తన వృత్తిపట్ల ఉన్న మమకారాన్ని పశువైద్యుల ఆత్మగౌరవానికి ప్రతీకగా పాట సాహిత్యం ఉందని జిల్లాపశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ బి. శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని అనంతారం పశువైద్యశాలలో పశువైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కిరణ్ కుమార్‌కు ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లాపశువైద్య, పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర అదనపు డైరెక్టర్ డాక్టర్ సుబ్బారాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ గీతం, పశువైద్యుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. యూట్యూబ్ ఛానల్




ద్వారా విడుదలైన ఈ గీతం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి పశువైద్యుడి వాట్సాప్ గ్రూపుల్లోనూ, సోషల్‌మీడియాలోను మారుమోగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్లు, పశువైద్యులు పాల్గొన్నారు.

## టిజెఎస్ నాలుగో రాష్ట్ర ప్లీనరీ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం / నల్లగొండ టౌన్:** తెలంగాణ జన సమితి నాలుగో రాష్ట్ర ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ప్లీనరీ సమావేశం విజయవంతం చేయుటకు రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ మారాల్సింది కేవలం పాలకులు మాత్రమే కాదని, రాజకీయ విధానాలు మరియు పాలనా పద్ధతులు కూడా మారాలని అన్నారు. రాజకీయాలు ఖరీదైన వ్యాపారంగా మారిన పరిస్థితిని తొలగించి, సామాన్యులకు రాజకీయాల్లో స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ప్రొఫసర్ కోదండరాం నాయకత్వంలో 2018 ఏప్రిల్ 29న తెలంగాణ జన సమితి స్థాపించబడిందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, మే 12న హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని జల విహార్‌లో నిర్వహించనున్న తెలంగాణ జన సమితి నాలుగో రాష్ట్ర ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులి పాపయ్య, ఉపాధ్యక్షులు ఎల్. క్రాంతి కుమార్, వై. పాపిరెడ్డి, కర్ణకంటి కిరణ్ కుమార్, జేఏసీ నాయకులు తోట నరసింహాచారి, వి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## బ్రోచర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పటేల్స్ పెరల్ వెంచర్ బ్రోచర్‌ను ఆదివారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఎకరాల విశాలమైన ప్రదేశంలో కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో అతిపెద్ద వెంచర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్ని రకాల అనుమతులతో ఇంటి నిర్మాణానికి అనువుగా అభివృద్ధి చేసిన ఫార్చ్యూన్ గ్రూప్, ఆశ్వికన్‌స్ట్రక్షన్స్ వారికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశంలో అన్ని సౌకర్యాలతో, ప్లాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, కౌన్సిలర్లు తన్వీర్ హుస్సేన్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఫార్చ్యూన్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో మల్లేల్లగట్టుపై కొలువైన శ్రీ గోవిందమాంభ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రమ్మేంద్రస్వామి 333వ ఆరాధన మహోత్సవంను ఆదివారం ఆలయ కమిటి సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి సుప్రబాద సేవ, గణపతి పూజ, పుణ్యవచనం, మూలతంత్ర యజ్ఞం, పూర్ణాహుతి జరిపి అనంతరం స్వామి వారి కళ్యాణంను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కర్నకంటి జంగాచారి, పసునూరి చెన్నయ్య చారి, నరేందర్‌చారి, బూడిద మల్లేష్, వీరాచారి, కిరణ్, భాస్కరాచారి, కోటాచారి, శివచారి, అచ్చుతాచారి, సత్యనారాయణచారి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ మండలంలో గల గ్రామాలలో ఉన్న చేనేత కార్మికులకు నేటి నుండి నాలుగు రోజుల పాటు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు ఈనెల 27, 28,29,30, మే 02వ తేదీలలో పట్టణంలోని డై హౌస్‌లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, కంటి స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు మందులు రక్త పరీక్షలు చేయనున్నారు. ప్రతీ చేనేత కార్మికుడు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. రోగులు ఆధార్ కార్డు ఫోన్ నెంబరుతో డాక్టర్ను సంప్రదించాలని తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలోని ప్రధాన సెంటర్ వాటర్ ట్యాంక్ సమీపంలో గాంధీజీ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆదివారం కోడి బ్రదర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు కోడి సుష్మావెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్ , కో ఆప్షన్ సభ్యు లు చంద్రకళ మారయ్య , ఖలీల్ , సలీమాఫరీష్ పాల్గొన్నారు.





## మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డీఎం రామ్మోహన్ సహకారంతో వాసవీక్లబ్ గ్రేటర్ ఓల్డ్ టీం ప్రోగ్రాం ఛైర్మన్ మిర్యాల శత్రయ్య, పద్మ ఆధ్వర్యంలో లోకమాత కన్యకాపరమేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఫ్రూట్ కటింగ్ చేసి ప్రయాణీకులకు మజ్జిగను, పుచ్చకాయ ముక్కలు, అరటిపండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో గుండా మల్లయ్య, గౌడుగుంట్ల జనార్ధన్, వెంకటేశ్వర్లు, లకుమార్, కుశకుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తైక్వాండో శిక్షణ వల్ల మానసిక శారీరక దృఢత్వం పెరుగుతుందని తైక్వాండో వంటి క్రీడలు నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ అన్నారు. పట్టణంలో తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులను మున్సిపల్ చైర్ పర్సన్ సుధా బాలకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇలియాస్‌ఖాన్, మాస్టర్ మహమ్మద్ యూనుస్ కమాల్, రామకృష్ణ, జానకిరామ్, సురేష్, దేవేందర్, అరుణ్‌కుమార్, సైదులు, పవన్‌కల్యాణ్, ప్రణీత్, నసీరొద్దీన్, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ రాష్ట్రం సాధించటంలో కీలక భూమిక పోషించి అహర్నిశలు తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం కోదండరాంను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ ఎమ్మెల్సీగా ఎన్నిక చేసి ఆమోదం చేసి గవర్నర్‌కు పంపగా నిన్న గవర్నర్ ఆమోదంతో శాసనమండలికి మరోసారి ఎన్నికైన అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాంకి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం అనేక విషయాలు చర్చించారు. అంచలంచలుగా సమస్యలను పరిష్కారం చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘ నాయకులు రామన్నపేట మండల అధ్యక్షులు గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# కరాటేలో సరికొత్త చరిత్రకు సిద్ధమైన డిండి విద్యార్థులు



**ప్రజాపక్షం/డిండి;** కరాటే మార్షల్ ఆర్ట్స్ రంగంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ కోటాలో జికే మాస్టర్ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ నుండి డిండి విద్యార్థులు అతి పెద్ద కరాటే ప్రదర్శన ప్రదర్శించారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వేదికపై 45 నిమిషాల పాటు నిరంతరం ప్రాక్టీస్ చేశారు. ఈచరిత్రాత్మక ప్రదర్శనలో డిండి కి చెందిన విద్యార్థులు పి. వైశాలి, అక్షిత గత మూడు నెలలుగా ప్రాక్టిస్ చేస్తూ శనివారం జరిగిన వరల్డ్ గిన్నిస్ రికార్డులో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్‌లు విద్యార్థులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అని తెలిపారు. విద్యార్థులు ఈ వరల్డ్ గిన్నిస్ రికార్డుపోటీలో పాల్గొనడం గర్వకారణం అని మాస్టర్ ఎస్ లక్ష్మతి అన్నారు. ఈ వరల్డ్ గిన్నిస్ రికార్డు కార్యక్రమంలో 6 ఏళ్ల చిన్నారుల నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు సుమారు 4వేల మంది పాల్గొన్నారు. ఈ మెగా ఈవెంట్‌లో తమ ప్రత్యేకత చాటుకునేందుకు విద్యార్థులు సిద్ధమయ్యారని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో పాల్గొన్న వారికి రికార్డును ధృవీకరించి సర్టిఫికేట్ అందజేయనున్నట్లు తెలిపారు.



# కళ్యాణం.. కమనీయం..

### శ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం వేడుక

**ప్రజాపక్షం/నకిరేకల్ :** కాలజ్ఞాన ప్రదాత, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డు లోని స్వామివారి ఆలయంలో కనుల పండువగా సాగింది. శుక్రవారం నుంచి ప్రారంభమైన వార్షిక వేడుకల్లో భాగంగా,ఆదివారం శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు.వేదమంత్రాల సాక్షిగా గణపతి పూజ,పుస్తె మెట్టలు,జిలకర బెల్లం, గాయత్రి పూజ, కన్యాదానం వంటి ఘట్టాలను శాస్త్రక్తంగా పూర్తి చేసి తలంబ్రాల వేడుకను ఘనంగా జరిపారు.ఈవేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, కౌన్సిలర్లు రాచకొండ సునీల్,గాజుల సుకన్య,ఆలయ కమిటీ చైర్మన్ మోపూరి చంద్రమౌళి,కార్యదర్శి సిద్ధోజు బిక్షమాచారి,ఫన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న,ధర్మకర్తలు బహురోజు ఇందిర, తాటికొండ లక్ష్మయ్య,సంకోజు నారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధాన మహోత్సవాన్ని ఆదివారం పట్టణంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు యజ్ఞం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పట్టణ స్వర్ణకారు సంఘం అధ్యక్షుడు ఆకారపు పరిపూర్ణ చారి మాట్లాడుతూ భవిష్యత్తును ముందే చెప్పిన మహాజ్ఞాని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు నరసింహచారి, దామోదరచారి, గుంటోజు శంకర్, అనుముల గోవిందాచారి, బ్రహ్మచారి, ఈశ్వర్, కూరెళ్ల ప్రహ్లాద్, బాణాల శ్రీనివాస్, జాదవ్ సంతోష్, వేలది అనంత్, పిన్నం కిషోర్, రాంప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.



## విజయ కనక దుర్గాదేవి వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో గల విజయ కనక దుర్గాదేవి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుండి ఆలయంలో సుప్రభాతము, నాదస్వరము, గ్రామ ప్రదక్షిణము,గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు జల బిందెలతో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించారు. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ ముసుకు స్టాలిన్ రెడ్డి, అధ్యక్షుడు కోమటిరెడ్డి కిరణ్,గ్రామస్తులు కుంచం సోమయ్య, బాధిని యాదయ్య, కొడదల లింగయ్య,ఆలగడప సైదులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మర్రిగూడ మండలంలోని అజలాపురం గ్రామానికి చెందిన బరిగల బుగ్గయ్య గుండె సంబంధిత శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమై అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ చొరవ తీసుకొని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఎం సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసీ చెక్కును మంజూరు చేయించారు.ఆదివారం ఆ చెక్కును బరిగల బుగ్గయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుదొడ్ల విష్ణువర్ధన్ రెడ్డి, కాపర్తి రవి, చేగోజు వెంకటాచారి, బరిగెల గిరి, జిట్టా నవీన్, మెగావత్ జగన్, పందుల అర్జున్, అల్వాల శ్రీశైలం, పందుల ముత్తిలింగం పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నర్సింహా

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలంలోని బొడ్డుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి విద్యార్థి దశలోనే ఉద్యమ భావాలను ఎంచుకొని విద్యార్థి సమస్యల సాధనకై ఏబివిపి జెండాను పట్టి అనేక ఉద్యమాలు చేసిన నాయకుడిగా అనేక పోరాటాలు చేసిన అంకూరి నర్సింహా బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన అంకూరి నర్సింహా ప్రజా పక్షం ప్రతినిధితో ఆదివారం మాట్లాడుతూ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతికిరణ్ నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శులు రవికుమార్, కొప్పు బాషలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే తెలంగాణ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ నాతాల వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఎస్‌కె. హుస్సేన్‌బి నజీర్ నూతన గృహ ప్రవేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ జుబేర్ అహ్మద్, ఏఈ నాగరాజు, బండి రామకృష్ణారెడ్డి, మామిడి వెంకన్న గౌడ్, సొంటి ఆంజనేయులు, ఎస్‌కె జాన్, కుందూరు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## వ్యక్తి పై కేసు నమోదు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** గత కొద్దిరోజులుగా మోటకొండూరుమండల కేంద్రంలో వర్టూరు వెళ్ళు దారిలో మెయిన్ రోడ్డు పైన బాల్ద వెంకటేశం , కొందరు ఇండ్లు నిర్మించుకొని గత కొద్ది కాలంగా వారికి సంబంధించిన ఇంట్లోంచి మురుగునీరు, మోరి నీరు రోడ్డుపైకి వదలడంతో గ్రామస్తులకు రోడ్డుపైన వెళ్లే వారికి ఇబ్బంది కల్గిస్తున్నందున గ్రామస్తులు గ్రామపంచాయతీ సెక్రటరీ సంప్రదించి మోటకొండూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్ గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చి మురిగినీరు రోడ్డుపైకి రాకుండా తగు మరమ్మతులు చేసుకోవాలని నోటీసు ఇచ్చి చెప్పినప్పటికీ బాల్ద వెంకటేశం తన ప్రవర్తనలో మార్పు రాకుండా తన ఇంటి నుండి మోరి, మురుగు నీరు రోడ్డు పైకి వదులుతుండడంతో పంచాయతీ సెక్రెటరీ సంతోష్, గ్రామ పంచాయతీ సిబ్బందితో అక్కడికి వెళ్లి మురికినీరును క్లీన్ చేస్తుండగా బాల్దా వెంకటేష్ కొట్లాట పెట్టుకొని, బూతు మాటలు తిట్టి, బెదిరించి, వారి విధులకు ఆటంకం కలిగించినందున మోటకొండూర్ పంచాయతీ సెక్రెటరీ సంతోష్ ఫిర్యాదు మేరకు బాల్దా వెంకటేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూర్ ఎస్ఐ డి.అశోక్ కుమార్ తెలిపారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ప్రణయ్

**ప్రజాపక్షం/మునుగోడు** : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం మునుగోడు అధ్యక్షుడిగా మునుగోడు మండల కేంద్రానికి చెందిన పెరిమెళ్ళ ప్రణయ్ కుమార్‌ను ఆసంఘం నాయకులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులుగా ముచ్చపోతుల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శిగా బెల్లపు బాలశివరాజు,కోశాధికారిగా ముచ్చపోతుల తరుణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ప్రణయ్ మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం శక్తివంతం లేకుండా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శరణార్థి గోలి చెన్నకేశవులు, గంగుల చంద్రయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా చాంద్ పాషా

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల వాసి చాంద్ పాషా కు మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా మండల నాయకులకు చాంద్ పాషా ధన్యవాదములు తెలిపారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందన్నారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల 9వ వార్షికోత్సవ మహాసభ

**ప్రజాపక్షం/గుండాల**; ఈనెల 28న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మద్ది నర్సింహ్మారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించే సుశ్రుత గ్రామీణ వైద్యుల (ఫస్ట్ ఎయిడ్‌ల) సంఘం 9వ వార్షికోత్సవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు డా. చెన్న కిష్టయ్య, గుండాల మండల అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, రవిలు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.

## గుర్తుతెలియని మహిళ మృతి



**ప్రజాపక్షం/నకిరేకల్** : మండలంలోని చందంపల్లి గ్రామ శివారులో గల ఫ్లైఓవర్ సమీపంలో ఈ నెల 22 గుర్తు తెలియని మహిళ(65) తీవ్ర ఎండలతో వడ దెబ్బ తగిలి పడిపోగా స్థానికులు గుర్తించి 108కి సమాచారం ఇచ్చారని నకిరేకల్ సిఐ వై. హరిబాబు తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. వడదెబ్బకు గురైన మహిళను నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స చేసిన అనంతరం 23న నల్లగొండ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు, ఇతర ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం గదిలో భద్రపరిచినట్లు తెలిపారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/గుండాల**; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి సందర్భంగా ఆదివారం వాసవి మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం కోసం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బజ్జూరి నాగరాజు, ఇమ్మడి దశరథ, ప్రసాద్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, రమేష్, శ్రీనివాస్, బాల్‌లింగం, లింగమూర్తి, సతీష్,కిరణ్, సంతోష్, వెంకన్న, సోమయ్య, శేఖర్, నాగరాజు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, శ్రీవాసవి మాత కన్యకపరమేశ్వరి దేవాలయ కమిటి అధ్యక్షుడు సింగిరికొండ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోల రాధాకృష్ణ, భక్తులు పాల్గొన్నారు..

**ప్రజాపక్షం/దేవరకొండ**; ప్రజలందరూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆశీస్సులు పొందాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/వేములపల్లి:** 2000/01బ్యాచిలో జిల్లా పరిషత్ హైస్కూల్ లొ 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.వారు చదువుకున్న 10వ తరగతి నేటికీ 25సం,గడిచి సిల్వర్ జూబ్లీ కావడం విశేషం ఈ సందర్భంగా వారు ఆనందోత్సవాలా నడుమ వారి పూర్వ అనుభూతులను పంచుకున్నారు విద్యార్థులు ఒకరినొకరు స్నేహపూర్వకంగా పలకరించుకొని, గత స్మృతులలను గుర్తు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో పుట్టల నాగయ్య, కోట వెంకన్న,సట్టు భాస్కర్,దైద గిరి,జే సైదులు,ఎం సునీత,కవిత,భవాని,రేణుక,కలమ్మ, మలాకి తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నన్నూరి రవీందర్ రెడ్డి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ఆదివారం రోజున చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, సర్పంచులు ఈడం రాధా శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మోడెపు అశోక్ గౌడ్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ముక్తాపూర్ గ్రామానికి చెందిన మోడెపు అశోక్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర గౌడ సంక్షేమ శ్రీ వంగ సదానంద గౌడ్ ఆదేశాలతో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మల్లం శివ గౌడ్ యాదాద్రి జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదా సంపత్ గౌడ్‌లు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియామకమైన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి గీత పని వారలా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ మేరకు గౌడ సంఘ సభ్యులు ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## హిందువుల ఐక్యతతోనే దేశాభివృద్ధి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశం కోసం,ధర్మం కోసం, సంఘ అభివృద్ధి కోసం హిందువులందరు ఐక్యమత్యంతో ముందుకు సాగితే దేశాభివృద్ధి సాధ్యమని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయాచితుల లక్ష్మణరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల నాగార్జున కళాశాల ఆవరణలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హిందువుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మాన్ని కాపాడుకుంటూ యువతలో హైందవతత్వంపై అవగాహన కల్పిస్తూ భారతదేశ ఐక్యమత్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సంఘటితమై సభలు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో సామిరి పంచవన దివ్యపీఠం సంచాలకులు వేదాంతం, దేవికరెడ్డి, తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, గుడుగుంట శివ, గణేష్ పాల్గొన్నారు.





## ప్యూరిఫైడ్ వాటర్‌తో ఆరోగ్యానికి మేలు

**ప్రజాపక్షం/దేవరకొండ**; ప్యూరిఫైడ్ వాటర్‌తో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ల షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు రమేష్‌నాయక్, బిల్యానాయక్, నాయకులు లోక్యనాయక్, రవికుమార్, రవి, రాజు, కృష్ణ, చంద్రశేఖర్, బాలు, బాబా, హరిదాస్ షాపు యాజమాన్యం నీలం కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత కాటమహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సిరిపురం సర్పంచ్ అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రికి పెళ్లి రోజు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం. నార్కట్‌పల్లి వివేరా హోటల్‌లో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, సర్పంచులు నేతకాని కృష్ణ, చింత శరత్ స్వామి ఉన్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాదిపై దెబ్బ

**ప్రజాపక్షం/నకిరేకల్:** డీలిమిటేషన్ అమలుతో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జేవీ చలపతిరావు పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలోన్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలకోసంఎస్ఐఆర్‌డీలిమిటేషన్ విధానాన్ని ముందుకు తెస్తోందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో సాగర్, పి.మహేష్,అరుణక్క,అంబటి చిరంజీవి,గజ్జి రవి,కంచనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా మేడే నిర్వహించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వాడవాడలా అరుణ పతాకాలు ఎగురవేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, నాయకులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మి నర్సమ్మ, షేక్ సైదా, మాదూరి నరసింహాచారి, సిద్దిల వెంకటయ్య, ఖాసీం, వీరస్వామి పాల్గొన్నారు.